
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 229 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.16.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల




హైదరాబాద్: అమృత్ తెలంగాణ:దేశంలో నాలుగు రాష్ట్రాలతోపాటు ఓ కేంద్ర పాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. తమిళనాడు (234), పశ్చిమ బెంగాల్ (294), కేరళ (140), అస్సాం (126)తోపాటు పుదుచ్చేరి (30) రాష్ట్రాల్లో మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలను వెల్లడించింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది.

ఈ ఐదు ప్రాంతాల్లో మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, 2.18 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, యువత పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మే 4న జరిగే కౌంటింగ్‌తో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

పోలింగ్ తేదీలు

1. పశ్చిమ బెంగాల్ (మొత్తం స్థానాలు: 294) రాష్ట్రంలో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి.

తొలి దశ: (152 స్థానాలకు ఎన్నికలు)
నోటిఫికేషన్: మార్చి 30
నామినేషన్ల చివరి తేదీ: ఏప్రిల్ 6
నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 7
ఉపసంహరణ చివరి తేదీ: ఏప్రిల్ 9
పోలింగ్: ఏప్రిల్ 23
ఓట్ల లెక్కింపు మే 4

రెండో దశ: (142 స్థానాలకు ఎన్నికలు)
నోటిఫికేషన్: ఏప్రిల్ 2
నామినేషన్ల చివరి తేదీ: ఏప్రిల్ 9
నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 10
ఉపసంహరణ చివరి తేదీ: ఏప్రిల్ 13
పోలింగ్: ఏప్రిల్ 29
ఓట్ల లెక్కింపు మే 4

2. తమిళనాడు (మొత్తం స్థానాలు: 234)
ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి.
నోటిఫికేషన్: మార్చి 30
నామినేషన్ల చివరి తేదీ: ఏప్రిల్ 6
నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 7 ఉ
పసంహరణ చివరి తేదీ: ఏప్రిల్ 9
పోలింగ్: ఏప్రిల్ 23
ఓట్ల లెక్కింపు మే 4

3. కేరళ (మొత్తం స్థానాలు: 140)
ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి.
నోటిఫికేషన్: మార్చి 16
నామినేషన్ల చివరి తేదీ: మార్చి 23
నామినేషన్ల పరిశీలన: మార్చి 24
ఉపసంహరణ చివరి తేదీ: మార్చి 26
పోలింగ్: ఏప్రిల్ 9
ఓట్ల లెక్కింపు మే 4

4. అసోం (మొత్తం స్థానాలు: 126)
ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి.
నోటిఫికేషన్: మార్చి 16
నామినేషన్ల చివరి తేదీ: మార్చి 23
నామినేషన్ల పరిశీలన: మార్చి 24
ఉపసంహరణ చివరి తేదీ: మార్చి 26
పోలింగ్: ఏప్రిల్ 9
ఓట్ల లెక్కింపు మే 4

5. పుదుచ్చేరి (మొత్తం స్థానాలు: 30)
ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి.
నోటిఫికేషన్: మార్చి 16
నామినేషన్ల చివరి తేదీ: మార్చి 23
నామినేషన్ల పరిశీలన: మార్చి 24
ఉపసంహరణ చివరి తేదీ: మార్చి 26
పోలింగ్: ఏప్రిల్ 9
ఓట్ల లెక్కింపు మే 4

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: అమృత్ తెలంగాణ:తమ ప్రభుత్వం మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో మైనార్టీలకు సింహభాగం ఇచ్చి అభివృద్ధి వైపు నడిపించే ప్రయత్నం చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారంఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాసం సమాజంలో సఖ్యత, సోదర భావం పరిఢవిల్లాలి అని ఆకాంక్షించారు. ఈ ప్రభుత్వం మీది, నేను మీ సోదరుడిని మనమంతా కలిసి హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్దాం అని పిలుపునిచ్చారు. మీ అందరి ఆశీర్వాదం ఈ ప్రభుత్వానికి అవసరం అన్నారు. ఇవాళ వందలాది మంది మైనార్టీ యువతీ యువకులకు విద్యా, ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయంటే దానికి కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు తీసుకువచ్చిన 4 శాతం రిజర్వేషన్లే కారణం అని సీఎం అన్నారు. ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ ద్వారా ప్రభుత్వం సహకరిస్తోందన్నారు.

## డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం... టీపీసీసీ ఛీఫ్ సవాల్ స్వీకరించిన కేటీఆర్



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. "ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.

## కేటీఆర్ డ్రగ్స్ టెస్ట్ కు సిద్ధమా.. టీపీసీసీ చీఫ్ సవాల్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ కేసు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆయన బృందం సమాధానం చెప్పాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజం కోసమే 'ఈగల్' బృందం దాడులు చేస్తోందని, ఇందులో ఎలాంటి రాజకీయం లేదని స్పష్టం చేశారు. "కేటీఆర్, ఆయన అనుచరులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు అనుమానాలు ఉన్నాయి. అవసరమైతే డ్రగ్స్ పరీక్షలకు కేటీఆర్ సిద్ధం కావాలి. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరం పరీక్షలు చేయించుకుందాం" అని ఆయన సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం కృషి చేస్తున్నారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోయిందని ఆరోపించారు.

## పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ పార్టీ..ఐదుగురికి పాజిటివ్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ పార్టీ కలకలం సృష్టించింది.. పక్కా సమాచారంతో పోలీసులు ఫామ్‌హౌస్‌పై దాడులు నిర్వహించారు. ఈగల్ టీమ్ అధికారులు ఫామ్‌హౌస్‌పై ఆకస్మిక దాడి చేసి 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. పార్టీలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ సైతం ఉన్నారు.. పోలీసులు రాగానే రియల్ ఎస్టేట్ వ్యాపారి నమిద్ మిశ్రా ఫైరింగ్ ప్రారంభించాడు.. పోలీసులను భయపెట్టడానికి కాల్పులు జరిపాడు. నాలుగు రౌండ్ల పాటు కాల్పులు జరిపాడు. అయితే అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదు. తుపాకీ పైలట్ రోహిత్ రెడ్డి సోదరుడు రితేష్ రెడ్డికి చెందినదిగా గుర్తించారు. ఇక ఫామ్‌హౌస్‌లో జరిగిన ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అందరికీ డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ డ్రగ్ టెస్టులో ఐదుగురికి పాజిటివ్ రాగా.. ఎంపీ పుట్టా మహేష్‌కి మాత్రం నెగెటివ్ వచ్చింది.. పైలట్ రోహిత్, రితేష్ రెడ్డి, నమిద్ మిశ్రా, కౌశిక్ రవి, అర్జున్ రెడ్డికి పాజిటివ్ వచ్చింది.. పార్టీలో పట్టుబడిన 10 మందిలో ఓ మహిళ సైతం ఉంది.. కౌశిక్ రవితో కలిసి ఆ మహిళ వచ్చింది. డ్రగ్స్‌తో పాటు ఫామ్ హౌస్ లోపల ఖరీదైన మద్యం బాటిళ్లు, హుక్కా పైప్స్ సైతం దొరికాయి. పాజిటివ్ వచ్చిన వాళ్లలో కొందరు వారం కిందట సిమ్లా నుంచి వచ్చామని చెబుతున్నారు.. మరికొందరి గోవా నుంచి వచ్చామని చెబుతున్నారు.. అందరి బ్లైడ్ శాంపిల్స్‌ను ఫోరెనిక్స్ ల్యాబ్‌కి పంపించినట్లు చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ వెల్లడించారు.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ.. డీజీపీ సమక్షంలో 11 మంది సరెండర్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతూనే ఉన్నది. ఇవాళ ఒడిశాలోని కలహాండి జిల్లాలో ఆ రాష్ట్ర డీజీపీ వై.బి. ఖురానియా సమక్షంలో డివిజనల్ కమిటీ సభ్యుడు నకుల్ సహా మొత్తం11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఐదుగురు ఏరియా కమిటీ సభ్యులు, మరో ఐదుగురు పార్టీ క్యాడర్లు ఉన్నారు. వీరంతా ఒక AK-47 రైఫిల్, ఒక ఇన్‌సాస్, నాలుగు ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, నాలుగు సింగిల్ షాట్ తుపాకులు, భారీగా మందుగుండు సామాగ్రిని పోలీసులకు అప్పగించారు.

## ఖర్గ్ ద్వీపం మరిన్ని దాడులు చేస్తాం: ట్రంప్



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఖర్గ్ ద్వీపంలోని చమురు ఎగుమతి కేంద్రంపై మరిన్ని దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. హర్మూజ్ జలసంధి రక్షణ కోసం యుద్ధనౌకలను పంపాలని మిత్రదేశాలను కోరారు. అమెరికా దాడులతో ఖర్గ్ ద్వీపంలోని చాలా భాగం ధ్వంసమైందని, మరిన్ని దాడులు జరగవచ్చని అన్నారు. శనివారం ఆయన జాతీయ మీడియాతో మాట్లాడారు. ఖర్గ్ ద్వీపంపై మరిన్ని దాడులు జరగొచ్చని ట్రంప్ అన్నారు. ఇప్పటికే తమ దళాలు జరిపిన దాడుల్లో అక్కడ చాలా భాగం ధ్వంసమైందన్నారు. కానీ, సరదాగా తాము మరికొన్ని సార్లు దాన్ని లక్ష్యంగా చేసుకుంటామని బెదిరింపు వ్యాఖ్యలు చేశారు. యుద్ధం ముగింపునకు సంబంధించి ఒక ఒప్పందం కోసం చర్చలకు ఇరాన్ సిద్ధంగా ఉందని ట్రంప్ తెలిపారు. అయితే, అందుకు ప్రతిపాదించిన షరతులు సరిపోవని అన్నారు. యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో చర్చలు ప్రారంభించేందుకు మధ్యప్రాచ్య మిత్రదేశాలు చేసిన ప్రయత్నాలను ట్రంప్ యంత్రాంగం తిరస్కరించిందని సంబంధిత వర్గాలు మీడియాకు తెలిపాయి.

# ఆదివాసీ సంస్కృతి దేశానికే గర్వకారణం : జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## జిల్లాలో ఘనంగా గోండీ ధర్మగురువు హీరాసుక్కా బాబా జయంతి ఉత్సవాలు



అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా నృత్యం చేస్తున్న దృశ్యం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదివాసీల ఆరాధ్య దైవం, గోండీ ధర్మగురువు హీరాసుక్కా బాబా జయంతి సందర్భంగా ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా హిరాసుక్కా చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు దేశానికే గర్వకారణమని కొనియాడారు. హీరాసుక్కా జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొంటూ, ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ.4 లక్షల ఆర్థిక సాయం అందజేసిందన్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఆదివాసీల 'పేన్', 'వేన్' (పూర్వీకుల ఆరాధన) విశిష్టతను తెలుసుకునే అవకాశం లభించిందన్నారు. ప్రకృతిని దైవంగా భావించే ఆదివాసీల జీవన విధానం ఎంతో గొప్పదని చెప్పారు. జల్, జంగల్, జమీన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఆదివాసీ యువత విద్యపై దృష్టి సారించాలని సూచిస్తూ, ప్రస్తుతం ఆదివాసీ విద్యార్థులు ఎంబీబీఎస్, ఐఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధించడం శుభపరిణామమన్నారు. రిటైర్డ్ డీఎస్పీలు, ఎంఆర్ఓలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆదివాసి సాంప్రదాయా నృత్యశీలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ దుర్వా నగేశ్, సిడాం రాంకిషన్, ఆదివాసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల చట్టాలపై అవగాహనతోనే మోసాల నుంచి రక్షణ

# జిల్లా వినియోగదారుల కమిషన్ జడ్జి జబేజ్ శామ్యూల్



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ప్రజలందరూ వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే వ్యాపారులు చేసే మోసాల నుంచి రక్షించుకోవచ్చని ఆదిలాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్ జడ్జి జబేజ్ శామ్యూల్ తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వినియోగదారుల సంఘాల సమైక్య ఆధ్వర్యంలో ఆదిలాబాద్ మండలంలోని చాందా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం నిర్వహించిన వినియోగదారుల అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ఎనిమిది సంవత్సరాల కాలంలో ఆదిలాబాద్ జిల్లాలో వినియోగదారులకు సంబంధించిన సుమారు 1600 కేసులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ కేసుల్లో వందలాది మంది వినియోగదారులకు కమిషన్ ద్వారా న్యాయం జరిగిందన్నారు. ముఖ్యంగా కరెంట్ షాక్ వల్ల మృతి చెందిన బాధిత కుటుంబాలకు రూ.6 లక్షల వరకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలంటూ ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. అలాగే ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలకు సంబంధించిన అనేక కేసులు కూడా పరిష్కరించినట్లు తెలిపారు.

వినియోగదారులు ఎలాంటి సమస్యలు ఎదురైనా సరైన ఆధారాలతో జిల్లా వినియోగదారుల కమిషన్ కార్యాలయాన్ని సంప్రదిస్తే అక్కడి సిబ్బంది తగిన సలహాలు, సూచనలు అందిస్తారని చెప్పారు. ఏదైనా వస్తువులు కొనుగోలు చేసినప్పుడు వాటికి సంబంధించిన రసీదులు, వారంటీ కార్డులు వంటి పత్రాలను తప్పనిసరిగా భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ప్రతి సంవత్సరం పంటలు వేసే రైతులు సీడ్స్, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసిన తరువాత అవి నాణ్యతలేక పంటలు పాడైతే వినియోగదారుల కమిషన్‌లో కేసు నమోదు చేసి న్యాయం పొందవచ్చని తెలిపారు. 2019 వినియోగదారుల పరిరక్షణ చట్టం వినియోగదారులకు ఎంతో అనుకూలంగా ఉందని పేర్కొన్నారు. 2024 వరకు నమోదైన కేసుల్లో ఒక్కటి కూడా పెండింగ్‌లో లేకుండా నిర్దేశిత సమయంలో విచారించి పరిష్కరించినట్లు తెలిపారు.

2018లో రైతులకు సంబంధించిన 1080 కేసులు సుప్రీంకోర్టుకు వెళ్లగా, వాటిని జిల్లా వినియోగదారుల కమిషన్‌లోనే విచారణకు పెట్టాలని సుప్రీంకోర్టు సూచించినట్లు ఆయన వివరించారు. ఇప్పటివరకు కొంతమంది కేసుల్లో పక్షాలు హాజరు కాలేదని తెలిపారు. తాము నిజాయితీగా, అంతఃకరణ శుద్ధితో తీర్పులు ఇస్తూ వినియోగదారులకు సేవలందిస్తున్నామని అన్నారు. ఎవరైనా అన్యాయం జరిగిందని భావిస్తే తప్పకుండా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని సూచించారు.

ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా వినియోగదారుల సంఘాల సమైక్య అధ్యక్షుడు విమోహన్ మాట్లాడుతూ, వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ఇప్పటివరకు అనేక సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు.

ఆదిలాబాద్ జిల్లా వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు డీవీఆర్ ఆంజనేయులు మాట్లాడుతూ, 1995లో జిల్లాలో తొలి వినియోగదారుల సంఘాన్ని స్థాపించినట్లు గుర్తుచేశారు. అప్పటి నుంచి వినియోగదారులకు తమ వంతు సేవలు అందిస్తున్నామని తెలిపారు. వినియోగదారుల చట్టాల్లోని ముఖ్యాంశాలు, వినియోగదారుల హక్కుల గురించి ఇప్పటివరకు గిరిజన ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో అవగాహన చేరలేదన్నారు. దీనికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి జిల్లా అధికారుల సహకారంతో గిరిజన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో నివసించే గోండు, కొలాం, లంబాడీ వంటి జాతుల వారికి వారి భాషలోనే వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించేందుకు కరపత్రాలు, పాటలు, ప్రసంగాల ద్వారా ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే మండలాల వారీగా వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేసి గిరిజనులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మణిపూర్ కాలనీలో నూతనంగా నిర్మించుకున్న దుర్గం రాజేశ్వర్ - హేమలత దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై అభినందనలు తెలిపిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . వారివెంట సీనియర్ నాయకులు కూనింటి దామోదర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# శుభకార్యాలకు హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా లో జరిగిన పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి వారివెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# గొండి ధర్మ గురువు పీరా సుక్క జయంతికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల కొమురం భీం విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన హీరాసుక్కా జయంతి కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి క్రాంతివీర్ హీరాసుక్కా చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ హీరాసుక్క బోధనలను ఆచరణలో పెట్టడమే వారికీ నిజమైన నివాళులు అర్పించడం అని గుర్తుచేశారు. హీరాసుక్క సత్యం, నీతి, సమానత్వం, ప్రకృతి పరిరక్షణ మార్గంలో నడిపించారని అన్నారు. ఆయన బోధనలు కేవలం మతపరమైనవి కాదని అవి మన జీవన విధానం, సమాజ నిర్మాణానికి మార్గదర్శకాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం ఆదివాసీల ను సామాజికంగా, రాజకీయంగా ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి, వారి సంస్కృతి కాపాడుకోవడానికి అన్ని విధాలుగా సహకరిస్తోందని అన్నారు. కార్యక్రమంలో పలువురు ఆదివాసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు ఇంకా ఎప్పుడు ఇస్తారు...?

## ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బిజెపి నాయకులు



ఇబ్రహీంపట్నం, అమృత్ తెలంగాణ ,మార్చి 15 తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు పథకం సాఫీగా సాగిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎకరానికి 15 వేల రుపాయలను సంవత్సరానికి అందిస్తామని హామీ ఇచ్చి గద్దనెక్కిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాల కాలవ్యవధిలో కేవలం ఒకసారి మాత్రమే రైతుబంధు రూపాయలు ఎకరానికి 5 వేలు ఇచ్చారని రైతు బంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం వేములకుర్తి గ్రామ బిజెపి సినియర్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం కు సుటిగా ప్రశ్నించారు. ఈసందర్భంగా అదివారం భారతీయ జనతా పార్టీ నాయకులు, రైతులు కలిసి గ్రామ కుడలి వద్ద విలేకరులతో సమావేశంలో నిర్వహించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హమిల హమలు చేయటం లో విఫలం అయిదని రైతులకు రెండు లక్షల రుణమాఫీ అందరికీ ఇస్తానని చెప్పి ఇవ్వలేదని, ఇచ్చిన చాలవరకు హమిలు నేరవేర్చలేదన్నారు. వేసంగి వరి పంట పోట్ట దశకు వచ్చిన పుర్తి స్దాయిలో రుణమాఫీ ,రైతు పెట్టుబడి సహయం అందటం లేదన్నారు. తక్షణమే రుణమాఫీ కానివారికీ రుణమాఫీ చేసి,రైతు పెట్టు బడి సహయం రైతులకు వేయ్యలని ప్రభుత్వం కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎడిపెల్లి రాజరెడ్డి, గుజ్జె గంగాధర్,ఎడిపెల్లి మురళి,గుమ్మల నరేష్, అరె రమేష్,లోక సురేష్, ఎడిపెల్లి గంగారెడ్డి, పెంట మహేష్,రౌతు గంగారాజం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ నిధులతో ప్రజాల దహార్తిని తిరుస్తాం

## సర్పంచులఫోరం మండలం ఉపాధ్యక్షుడు తరి రామనుజం



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: మార్చి 15 గ్రామ పంచాయతీ నిధులతో ప్రజాల దహార్తిని తిరుస్తామని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం సర్పంచుల ఫోరం మండలం ఉపాధ్యక్షుడు తరి రామనుజం అన్నారు. అదివారం మండలం లోని వేములకుర్తి గ్రామంలో గ్రామపంచాయతీ నిథుల నుండి ఎన్ టీ ఆర్ విగ్రహ ప్రాంగణంలో బోరు వేయించి మెటరు ను ఎర్పాటు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ రామనుజం మాట్లాడుతూ ప్రతి వార్డులో ప్రజల ఇక్కట్లు తిర్చేందుకు పాలకవర్గం సహకారం తో అభివృద్ధి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉపసర్పంచ్ బర్మా మల్లయ్య, వార్డు సభ్యులు గుండా భవ్యశ్రీ,పుప్పాల సరళ,దోనికెన రాజేశ్, బక్కి శ్రీనివాస్, చిట్యాల రాజు,సిలివేరి మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్యుద్ధ కార్మికులు గ్రామానికి వెన్నెముకలాంటివారు.






మల్లాపూర్ అమృత్ తెలంగాణ మార్చి 15, మల్లాపూర్ మండలం రేగుంట, చిట్టపూర్ గ్రామాల్లో ఈరోజు ప్రజాపాలన ప్రగతిప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులను సన్మానించి వారికి సబ్బులు, గ్లౌవ్స్ లు ,జాకెట్లు (శ్రాజు నెట్) అందించారు ఈసందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు గ్రామానికి వెన్నెముక లాంటి వారని , సాధారణంగా అట్టడుగు వర్గాలనుండి వచ్చిన వీరు, సకాలంలో వేతనాలు సరిగా అందకపోయినా వీధుల్లో చెత్తను తీస్తూ మురికి కాలువలు శుభ్రం చేస్తూ వారు అనారోగ్యం పాలైన సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచుతున్నారని వారి సేవలు గుర్తించి ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా సన్మానించడం జరుగుతుందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిట్టాపూర్ సర్పంచ్ సంపతి శంకరమ్మ,ఆశాలు, ఉపసర్పంచ్ బాల్సని ప్రణయ్ గౌడ్,,వార్డు మెంబర్లు, ఇట్టేడి శంకర్,రామగిరి సంజీవ్, మట్ట రాములు, ఉప్పులూటి లక్ష్మినారాయణ,పబ్బతి రాజేష్,మాజీ ఎంపీటీసీ సింగారపు అశోక్ మరియు రేగుంట గ్రామంలో సర్పంచ్ లహరి రాజేష్,ఉప సర్పంచ్ నందిని మల్లేష్ యాదవ్,వార్డు సభ్యులు,కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి సన్మానించారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల బలోపేతం

సదాశివపేట.అమృత్ తెలంగాణ: సదాశివపేట మండలంలోని పలు గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (NREGS) ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆదివారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని చేపడుతున్న ఈ పనులు స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించడంలో కీలకంగా మారనున్నాయని ఆయన పేర్కొన్నారు. మండలంలోని ముబారక్పూర్ (ఏ), వెల్టూర్, కోనాపూర్, నాగ్సన్పల్లి గ్రామాల్లో ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ముబారక్పూర్ (ఏ) గ్రామానికి రూ.7 లక్షలు, వెల్టూర్ గ్రామానికి రూ.8 లక్షలు, కోనాపూర్ గ్రామానికి రూ.8 లక్షలు, నాగసాన్పల్లి గ్రామానికి రూ.6 లక్షల నిధులను ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద సీసీ రోడ్ల నిర్మాణానికి కేటాయించారు. ఈ పనులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా శంకుస్థాపన జరగడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో రోడ్ల సమస్యలు పరిష్కారమైతే ప్రజల దైనందిన జీవన విధానం సులభమవుతుందని పేర్కొన్నారు.



# కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో జీవో. నెం. 51ని సవరణ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు కోరుతూ తీర్మానం చేయాలి CITU డిమాండ్: బొజ్జ ఆశన్న జిల్లా అధ్యక్షులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను చర్చించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న మాట్లాడుతూ... ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు అసెంబ్లీ సమావేశంలో కార్మికుల ప్రస్తావన అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతాను అని సానుకూలంగా స్పందించారు గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను పంచాయతీ నిధుల ద్వారా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం మార్చి2వ తేదీన ఇచ్చిన సర్క్యులర్ ను రద్దు చేయాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ ప్రకారం గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి ఉద్యోగ భద్రత కల్పించాలి సిబ్బంది 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా జీవో నెం.51 సవరణ మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు కోరుతూ తీర్మానం చేయాలని, ఆన్లైన్లో నమోదు కానీ కార్మికుల పేర్లను తక్షణమే నమోదు చేయాలి కారోబార్ బిల్ కలెక్టర్ల స్పెషల్ స్టేటస్ కల్పించాలి నూతనంగా ఎన్నికైన సర్పంచుల వేధింపులు, గ్రామపంచాయతీ కార్మికులు కోరేటివి కొంతమ్మ కోరికలు కావు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని సౌకర్యం కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని మల్టీపర్పస్ వర్కర్స్ విధానం వల్ల గ్రామాల్లో అనేక పనులు చేయిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఆందోళన పోరాటాలు చేస్తున్న నేపథ్యంలో సయానా రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గారు స్పందించి పంచాయతీ కార్మికులకు వేతనాలను చెల్లింపు ప్రక్రియలో జరుగుతున్న ఇబ్బందులకు శాశ్వతమైన పరిష్కారం చేపడతానని,పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా వలె గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి నుండి నేరుగా ప్రభుత్వమే కార్మికుల అకౌంట్లో వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు ఆ హామీ ప్రకారం మూడు నెలల పాటు కార్మికులకు ఆధార్ కార్డు పాన్ కార్డు బ్యాంకు వివరాలు సేకరించారు. గ్రామీణ ప్రాంతంలో ఎలాంటి అంటువ్యాధులు అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను



కాపాడుతూ పంచాయతీ కార్మికులు సేవలందిస్తున్నారు అటువంటి పారిశుద్ధ్య కార్మికులకు ఏళ్ల తరబడి పనిచేసిన పని భద్రత,పర్మినెంట్, కనీస వేతనం పిఎఫ్. ఈఎస్ఐ ప్రమాద భీమలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కాలేదు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కావున సమస్యలను పరిష్కరించాలని రోజుల్లో ఆందోళన పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు తారుడి గంగన్న, దర్శనాల గంగన్న, స్త్రజూ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శులు హనుమాన్లు,దేవిషో, దశరథ్ జిల్లా నాయకులు సంతోష్, విలాస్,వినోద్ ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు

# జాతీయ కన్స్యూమర్ రైట్స్ డే



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షుడు రామగిరి హరిబాబు మరియు రాష్ట్ర జనరల్ సెక్రటరీ కిరణ్ కుమార్ , ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు షేక్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో జిల్లా జనరల్ సెక్రటరీ బండి శ్రవణ్ అదిలాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి శివన్న మరియు , రమాకాంత్, వెంకటేష్ కేక్ కట్ చేయడం జరిగింది...

# దోపిడీ కి పాల్పడిన ఇద్దరి నిందితులు పై కేసు నమోదు, అరెస్ట్, రిమాండ్.

దాడికి పాల్పడి రూ 1200 డబ్బు దోపిడీ చేసిన నిందితులు.
తిరుపెల్లి లో ఘటన, టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.
సెల్ఫోన్, రూ 500 నగదు స్వాధీనం
ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు
నిందితుల వివరాలు
A1) దండేవర్ అనికేష్ ,తండ్రి పేరు :కేశవ్, వయస్సు: 27 సంవత్సరాలు,
నివాసము :మహాలక్ష్మి వాడ అదిలాబాద్.
A2) పిలివర్ రాజేష్ ,తండ్రి పేరు: నీలకంఠ, వయస్సు: 25 సంవత్సరాలు,
నివాసము : గోటి గ్రామము, కిన్వాట్ : తాలూకా,
నాందేడ్ జిల్లా. ప్రస్తుత నివాసము: మహాలక్ష్మి వాడ అదిలాబాద్.
దోపిడీకి పాల్పడ్డ ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించడం జరిగిందని ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు తెలియజేశారు.




అమృత తెలంగాణ అదిలాబాద్ న్యూస్ వివరాలలో ఈనెల 11వ తేదీన మధ్యాహ్నం స్థానిక తిరుపెల్లి ఏరియా నందు కనకదుర్గ వైన్స్ సమీపంలో సోడా బండి నడుపుతున్న బాధితుడు చిత్తల్ వార్ దీపక్ వద్దకు ఈ ఇద్దరు నిందితులు వచ్చి సోడా తాగడం జరిగిందని, డబ్బులు అడగగా నువ్వు ఎవడివి రా మా ఏరియాలోకి వచ్చి వ్యాపారం చేస్తున్నావు అని బెదిరించి నీకు డబ్బులు ఇవ్వము అంటూ అతని గల్లా పెట్టే నుండి 1200 రూపాయలను దోపిడీ చేసి అతనిపై దాడి చేసి తీసుకెళ్లడం జరిగిందని ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, కేసును నమోదు చేసి, దర్యాప్తు చేపట్టిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు ఆధ్వర్యంలోని బృందం ఇద్దరి నిందితుల పై అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. రౌడీయిజం చేస్తూ, దోపిడీలకు పాల్పడిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, వారి పట్ల కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుండి సెల్ ఫోన్ 500 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పీర్ సింగ్, విష్ణు ప్రకాష్, సిబ్బంది దత్తు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ దీర్ఘకాలిక వ్యాదులనుండి రక్షణ కలిగిస్తుంది.... మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి






మార్నింగ్ వాక్లో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి

నిర్మల్ జిల్లా మార్చ్ 15 అమృత్ తెలంగాణ నిర్మల్ పట్టణంలో మార్నింగ్ వాక్ దీర్ఘకాలిక వాదులనుండి రక్షణ కలిగిస్తుంద మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు. నిర్మల్ పట్టణంలోని డిగ్రీకళాశాలలో వాకింగ్ అండ్ లాఫింగ్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు వారితో కలిసి మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. వైస్ చైర్మన్ గా ఎన్నికై మొదటి సారి రావడంతో గణేష్ చక్రవర్తిని శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. ఈ సందర్బంగా గణేష్ చక్రవర్తి మాట్లాడుతూ మార్నిగ్ వాక్ వల్ల బహుళ ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. బరువు తగ్గడాన్ని వేగవంతం చేస్తుందని , శక్తి స్థాయిలను మెరుగుపరుస్తుందని మానసిక స్థితి మరియు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందన్నారు. మార్కింగ్ వాక్ నిర్వకులకు కావలసిన అవసరాలపై అసోసియేషన్ సభ్యులు విన్నవించడంతో. అతి త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నాలం శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ భీమ సురేందర్, వైస్ ప్రెసిడెంట్ సనుగుల దేవిదాస్, జాయింట్ సెక్రటరీ అనగందుల రాజు, క్యాషియర్ శంకర్ గౌడ్, ఫౌండర్ ప్రెసిడెంట్ పి. దేవేందర్ రెడ్డి ఈ,సి మెంబెర్స్, మునిందర్ రెడ్డి, పోడెల్లి బాపు, కిష్ట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ కు అడెల్లి ఆలయ కమిటీ ఘన సన్మానం



మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తిని ఘనంగా సన్మానించిన దృశ్యం



మున్సిపల్ వైస్ చైర్మన్కు ప్రసాదంఅందజేసిఆశీర్వదిస్తున్న అడెల్లిటెంపుల్ పూజారులు

నిర్మల్ జిల్లా అడెల్లి మార్చ్ 15 అమృత్ తెలంగాణ అడెల్లి పోచమ్మ దేవాలయంను దర్శించుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాలగణేష్ చక్రవర్తి ,దర్శనంఅనంతరం వైస్ చైర్మన్ నుఆలయకమిటీ సభ్యులుశాలువతో ఘనంగా సత్కరించిన ఆలయ ఈఓ భూమన్న,టెంపుల్ కమిటీ చైర్మన్ భోజగౌడ్మరియుఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# విద్యా, వైద్యానికే ప్రభుత్వం ప్రాధాన్యత

మిడ్జిల్ అమృత్ తెలంగాణ: ప్రజా ప్రభుత్వము విద్య, వైద్యానికి ప్రాధాన్యకిస్తూ రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, పేదలు అభివృద్ధి చెందుతూనే దేశం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర క్రీడల, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ చెప్పారు. ఆదివారం మండలంలోని బోయిన్పల్లి గ్రామంలో రూ.3.05 కోట్లతో 33/11 కేవీ సబ్స్టేషన్ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనురుతి రెడ్డి, పాలమూరు జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త, స్థానిక సర్పంచ్ శశికళతో కలిసి రాష్ట్ర క్రీడల, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శశికళ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడారు. పెద్దోడు తినేది పేదోడు తినాలని సన్న బియ్యం పథకం సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం అని చెప్పారు. మిడ్జిల్ మండలం రైతుల విద్యుత్ కొరతను లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించడానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. రెండేళ్లలో జడ్చర్లకు 22 రెండు 33/11ెజ, ఒకటి 133/11ెజ సబ్స్టేషన్లు మంజూరు చేయించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ 33/11 కేవీ సబ్స్టేషన్ ద్వారా మిడ్జిల్ మండలంలోని పలు గ్రామాలకు నిరంతరాయంగా మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని అన్నారు. రైతులు, గృహ వినియోగదారులు మరియు చిన్న పరిశ్రమలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి గారు నిరంతరం సీఎం మరియు మంత్రులతో నిధుల కోసం కృషి చేస్తుంటారని మంత్రి ప్రశంసించారు. పనిచేయాలనే పట్టుదల కలిగిన నాయకుడిని జడ్చర్ల ప్రజలు ఎన్నుకున్నందుకు అదృష్టవంతులని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మన జిల్లా వాసి అయిన సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని గుర్తు చేశారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను కూడా పూర్తి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు. అనంతరం



ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి గారు మాట్లాడుతూ. మిడ్జిల్ మండల ప్రజల దీర్ఘకాలిక అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సబ్స్టేషన్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా విద్యుత్ లోడ్ తగ్గి, తరచూ ఎదురయ్యే విద్యుత్ అంతరాయాలు తగ్గి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యే వరకు జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం 31 సబ్స్టేషన్లు మాత్రమే ఏర్పాటు కాగా, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత గత రెండు సంవత్సరాలలోనే 22 (33/11 కేవీ) సబ్స్టేషన్లు, అలాగే నవాబ్పేట్లో 133/11 కేవీ సబ్స్టేషన్ మంజూరు చేయించామని తెలిపారు. వాటిలో భాగంగా బోయిన్పల్లి గ్రామంలో మొదటి సబ్స్టేషన్ను మంత్రి శ్రీహరి ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధికి రూ.213 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే కొబ్బరికాయలు కొట్టేవారని, కానీ పనులు మాత్రం పూర్తి కాలేదని విమర్శించారు. తాను కొబ్బరికాయ కొడితే పని పూర్తయ్యే వరకు నిద్రపోనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సూపర్డెంట్ ఇంజనీరింగ్ భీమా నాయక్, డివిజన్ ఇంజనీర్ అధికారి చంద్రశేఖర్, జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, తహసిల్దార్ స్వప్న, ఎంపీడీవో గీతాంజలి, మిడ్జిల్ విద్యుత్ ఏఈ నరేందర్ గౌడ్, హౌసింగ్ ఏఈ మహేష్, మండల గిర్దవారి అంబికా వసంత్, వివిధ గ్రామాల సర్పంచులు, నాగరాజు గౌడు పాల్గొన్నారు.

# ఆదిలవాసి పర్ధన్ గోండ్ ధర్మగురు హీరాసుకా జయంతి కార్యక్రమంలోపాల్గొన్న శాసనసభ్యులు అనిల్ జాదవ్



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆదిలవాసి పర్ధన్ గోండ్ ధర్మగురు హీరాసుకా జయంతి కార్యక్రమం పాల్గొని ఆదిలవాసి పర్ధన్ గోండ్ ధర్మగురు హీరాసుకా గారి చిత్ర పటానికి నివాళ్లు అర్పించి అయన చూపిన మార్గంలొ ప్రతిఒక్కరు నడవాలి అని అన్నారు వీరితో

పాటు ప్రధన్ సమాజ్ నాయకులు మరియూ బోథ్ BRS పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

మిడ్జిల్ అమృత్ తెలంగాణ: ప్రజలందరి సహకారంతో రాజకీయాలకతీతంగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్ చంద్రయ్య గౌడ్ చెప్పారు. ఆదివారం మండలంలోని వాడ్యాల్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ.5 లక్షల సిసి రోడ్డు పనులను గ్రామ అధ్యక్షులు నరేష్ ముదిరాజ్ అఖిలపక్ష నాయకులు విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, యాదయ్య తో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ..ఎన్నికల అప్పుడే రాజకీయాలు చేయాలని, ఎన్నికల తర్వాత ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలు అర్హులు అందరికీ అందే విధంగా అఖిలపక్ష నాయకులు సహకరించాలని తెలిపారు. గ్రామంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి లక్ష్యంగా పంచాయతీ సభ్యులు పనిచేయాలని కోరారు.

# పరీక్షలు భయం కాదు... విజయం వైపు తొలి అడుగు

## విద్యార్థులు -- పరీక్షలు -- ఆత్మవిశ్వాసం -- విజయం

## భయాన్ని జయించినవారికే నిజమైన విజయ ద్వారం తెరచుకుంటుంది..

అమృత్ తెలంగాణ విద్యార్థి జీవితంలో పరీక్షలు ఒక కీలక దశ. ప్రతి విద్యార్థి తన విద్యాభ్యాసంలో నేర్చుకున్న జ్ఞానం, నైపుణ్యాలను అంచనా వేయడానికి విద్యా వ్యవస్థ రూపొందించిన ప్రక్రియే పరీక్షలు. అయితే ఈ పరీక్షల చుట్టూ ఏర్పడిన భయం, ఆందోళన, ఒత్తిడి అనేవి చాలా మంది విద్యార్థుల మనసులను వేధిస్తున్నాయి.

పరీక్షల పేరే వినిపించినా కొందరు విద్యార్థులకు గుండెల్లో తెలియని భయం మొదలవుతుంది. "ఎలా రాస్తాను?", "మార్కులు ఎలా వస్తాయి?", "తప్పు అయితే ఏమవుతుంది?" అనే ప్రశ్నలు వారిని వెంటాడుతుంటాయి.

కానీ ఒక విషయం గుర్తుంచుకోవాలి --- పరీక్షలు శిక్ష కాదు, అవకాశం.

అవి ఒక విద్యార్థి తన శ్రమను నిరూపించుకునే వేదిక.

పరీక్షల భయం ఎందుకు పెరుగుతోంది?

ఈ రోజుల్లో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి అనేక కారణాల వల్ల పెరుగుతోంది.

మార్కుల ఆధారిత విద్యా వ్యవస్థ

మన సమాజంలో విద్యార్థి ప్రతిభను పూర్తిగా మార్కులతోనే కొలుస్తున్న పరిస్థితి ఏర్పడింది. ఒక పరీక్షలో తక్కువ మార్కులు వచ్చినా విద్యార్థి తన భవిష్యత్తు చీకటిలో పడిపోయిందని భావించే పరిస్థితి ఏర్పడుతోంది.

తల్లిదండ్రుల అంచనాలు

తల్లిదండ్రులు తమ పిల్లలు మంచి ఫలితాలు సాధించాలని

కోరుకోవడం సహజం. కానీ కొన్నిసార్లు ఈ ఆశలు ఒత్తిడిగా మారిపోతాయి.

"మొదటి ర్యాంక్ రావాలి", "టాప్ చేయాలి" అనే మాటలు విద్యార్థుల

మనసులో భయాన్ని పెంచుతాయి.

సరైన చదువు ప్రణాళిక లేకపోవడం

చాలామంది విద్యార్థులు పరీక్షలకు ముందు చివరి రోజుల్లో మాత్రమే చదవాలని ప్రయత్నిస్తారు. దీంతో చదవాల్సిన విషయం ఎక్కువగా ఉండటంతో భయం పెరుగుతుంది.

హైలైట్

"ఆత్మవిశ్వాసం ఉన్న విద్యార్థి పరీక్షను భయంగా కాకుండా అవకాశంగా చూస్తాడు."

విజయానికి పునాది -- ఆత్మవిశ్వాసం

విద్యార్థి విజయానికి అత్యంత ముఖ్యమైన శక్తి ఆత్మవిశ్వాసం.

తనపై నమ్మకం ఉన్న విద్యార్థి ఎలాంటి సవాలునైనా ఎదుర్కోగలడు.

అతను పరీక్షను భారంగా కాకుండా ఒక అవకాశంగా భావిస్తాడు.

ఆత్మవిశ్వాసం ఉన్న విద్యార్థి ప్రశ్నాపత్రాన్ని చూసి భయపడడు. తనకు తెలిసిన ప్రశ్నలతో ప్రారంభించి క్రమంగా మొత్తం పరీక్షను పూర్తి చేస్తాడు.

చరిత్రలో విజయం సాధించిన ప్రతి వ్యక్తి వెనుక

ఉన్న గొప్ప శక్తి ఆత్మవిశ్వాసమే.

పరీక్షల్లో విజయం సాధించడానికి మార్గాలు

1. సమయ ప్రణాళిక

రోజూ క్రమబద్ధంగా చదువుకు సమయం కేటాయిస్తే

పరీక్షల సమయంలో ఒత్తిడి తగ్గుతుంది.

2. పునశ్చరణ

ఒకసారి చదివిన విషయాన్ని మళ్లీ మళ్లీ చదవడం

వల్ల అది మెదడులో బలంగా నిలుస్తుంది.

3. ప్రశ్నాపత్రాల సాధన

గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలు రాయడం ద్వారా

పరీక్షా విధానం స్పష్టంగా అర్థమవుతుంది.

4. ఆరోగ్యం

సరైన నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం విద్యార్థి

ఏకాగ్రతను పెంచుతాయి.

పరీక్ష హాల్లో పాటించాల్సిన విషయాలు

ప్రశ్నాపత్రాన్ని ముందుగా పూర్తిగా చదవాలి

తెలిసిన ప్రశ్నలతో మొదలు పెట్టాలి

సమయాన్ని సరైన విధంగా వినియోగించాలి

చివరలో సమాధానాలను ఒకసారి పరిశీలించాలి

తల్లిదండ్రులు -- ఉపాధ్యాయుల పాత్ర

విద్యార్థుల విజయానికి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారు.

తల్లిదండ్రులు పిల్లలపై అనవసర ఒత్తిడి పెట్టకుండా వారికి ప్రోత్సాహం ఇవ్వాలి. పరీక్షల సమయంలో వారి భావోద్వేగాలను అర్థం చేసుకోవాలి.

ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు పరీక్షల పట్ల సానుకూల దృక్పథాన్ని కల్పించాలి. మార్కులకంటే జ్ఞానం ముఖ్యమని వారికి తెలియజేయాలి.

విజయం అంటే మార్కులు మాత్రమే కాదు

మన సమాజంలో విజయం అంటే ఎక్కువ మార్కులు అని భావించే ధోరణి పెరిగింది. కానీ నిజమైన విజయం అంటే విద్యార్థి జ్ఞానం, ఆలోచనా శక్తి, వ్యక్తిత్వ వికాసం.

ఒక పరీక్షలో తక్కువ మార్కులు రావడం జీవితాన్ని నిర్ణయించదు. జీవితంలో ఎన్నో అవకాశాలు ఉంటాయి.

విద్యార్థి జీవితంలో పరీక్షలు తప్పనిసరి. కానీ అవి భయపెట్టే శత్రువులు కావు. అవి మన సామర్థ్యాన్ని పరీక్షించే సవాళ్లు మాత్రమే.

పద్ధతిగా చదువు -- ప్రశాంతమైన మనసు -- ఆత్మవిశ్వాసం ఉంటే ప్రతి విద్యార్థి విజయం సాధించగలడు.

భయాన్ని జయించిన విద్యార్థి మాత్రమే నిజమైన విజేతగా నిలుస్తాడు.

"ఆత్మవిశ్వాసం ఉన్నచోట విజయం తప్పక ఉంటుంది "



తెలంగాణ తెలుగు దినపత్రిక నిర్మల్ నిజాంబాద్ జిల్లాల ఇన్చార్జి బ్యూరో

# డాక్టర్లను నియమించాలని మంత్రికి వినతి



మిడ్జిల్ అమృత్ తెలంగాణ: మండలంలోని 24 గ్రామపంచాయతీలలో 60 వేల గొర్రెలు , పదివేల పందులు, 5000 కుక్కలు, 33 మంది గొర్రె కాపరులు ఉన్నారు. మండల కేంద్రాల్లో ఒక పశు వైద్య కేంద్రాల్లో ఒకే డాక్టరు ఉండడంతో రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, వైద్యం అందక మూగజీవాలు రోగాల బారిన పడి చనిపోతున్నాయని మండలంలోని వివిధ సబ్ సెంటర్లలో వైద్య డాక్టర్లను నియమించాలని రాష్ట్ర పశువైద్య, శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తకు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెరుమళ్ళ జంగయ్య, బరిగల బాలయ్య, బుచ్చయ్య భీమయ్య వెంకటయ్య మల్లయ్య, రామస్వామి, నందం మురళి తదితరులు ఆదివారం అభివృద్ధి పనుల కోసం బోయిన్పల్లి గ్రామానికి వచ్చిన మంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు. మండలంలో మూగజీవాలు ఎక్కువగా ఉండడంతో వైద్యం వందకు రోగాల పాడిన పడి చనిపోతున్నాయని వివరించారు. మిడ్జిల్ , కొత్తపల్లి ,బోయిన్పల్లి, పశు ఉపకేంద్రాల్లో ఉన్న సిబ్బంది లేక రైతులు సిబ్బంది లేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. వేముల ,దోనూరు అయ్యవారిపల్లి గ్రామాలలో పరిశు వైద్యశాలను నిర్మించి ప్రతి సెంటర్కు ఒక డాక్టర్ను ఒక అటెండర్ను నియమిస్తే మండలంలో గణనీయంగా పాల ఉత్పత్తి పెరిగి పరిపాలన సౌకర్యంగా ఉంటుందని కోరారు. ఉమ్మడి మిడ్జిల్ మండలం నుండే రాజకీయం ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు.

# మొల్గర దుందుభి నుండి ఆగని అక్రమ ఇసుక

ఉప్పునుంతల అమృత్ తెలంగాణ:ఆదివారం ఉదయం విపరీతమైన మంచుతో రోడ్డు కూడా కనిపించని స్థాయిలో చుట్టుముట్టింది ఇదే అదునుగా భావించిన ఇసుక మాఫియా రెచ్చిపోయి రోడ్లపై ఓవర్ స్పీడ్ గా అక్రమ ఇసుక తరలిస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో రోడ్లపై పొలాల్లోకి వెళ్లే రైతులు మండిపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి పనుల లబ్ధిదారులకు చౌక ధరలకు ఇసుక సరఫరా చేయాలనే ఉద్దేశంతో మన ఇసుక మన వాహనాన్ని ప్రారంభించారు కానీ అది కాస్త కొందరి అధికారుల స్వార్థానికి బలైపోతుంది. పక్క మండలమైన వంగూర్ నుండి వారం క్రితం నుండి ఆన్లైన్ విధానాన్ని మొదలెట్టారు కానీ ఉప్పునుంతల మండలం నుండి మాత్రం ఆఫ్లైన్ విధానాన్ని కొనసాగిస్తున్నారు. అది కూడా ఎలాంటి అనుమతులు లేకుండా సంబంధిత అధికారుల అండదండలతోనే ఈ అక్రమ రవాణా సాగుతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మొల్గర గ్రామానికి చెందిన 10 ట్రాక్టర్లు,కంసానిపల్లి గ్రామానికి చెందిన 10 ట్రాక్టర్లు మొత్తం 20 ట్రాక్టర్ల మేర మొల్గర దుందుభి నుండి రాత్రిళ్ళు అక్రమ ఇసుక తరలించడానికి ఒప్పందాలు కుదిరినట్లు సమాచారం.అందులో భాగంగానే ఆదివారం మంచును కూడా లెక్క చెయ్యకుండా రోడ్లపై ట్రాక్టర్లు పరుగులు పెడుతున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు.

# తమన్నా తళుకు బెళుకులు.. చూస్తూ ఉండిపోవాల్సిందే..!



మిల్కీ బ్యూటీ తమన్నా బాలీవుడ్ మూవీ చంద్ స రోషన్ చెహ్రా సినిమాతో తెరంగేట్రం చేయగా శ్రీ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత రెండేళ్లు తమిళ సినిమాల్లో నటిస్తూ వచ్చిన అమ్మడు మళ్లీ హ్యాపీడేస్ తో తెలుగులో నటించింది. హ్యాపీడేస్ సూపర్ హిట్ అవడంతో తమన్నాకి టాలీవుడ్ లో సూపర్ క్రేజ్ ఏర్పడింది. ఇక అక్కడ నుంచి ముందు యువ హీరోలతో నటించి ఆ తర్వాత స్టార్ ఛాన్సులు అందుకుంది అమ్మడు. సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి దాదాపు 20 ఏళ్ల కావొస్తున్నా ఇప్పటికీ యువ హీరోయిన్స్ కి పోటీ ఇస్తూ వరుస సినిమాలు చేస్తుంది తమన్నా. కేవలం హీరోయిన్ గానే కాదు అమ్మడు స్పెషల్ సాంగ్స్ కి కేరాఫ్ అడ్రస్ గా మారింది. హీరోయిన్స్ లో కొద్దోగొప్పో డ్యాన్స్ చేస్తూ అలరించే తమన్నాతో జోడీ కట్టేందుకు స్టార్స్ కూడా ఆసక్తి చూపించారు. స్టార్ హీరోలతోనే కాదు సీనియర్ స్టార్స్ తో కూడా తమన్నా జత కట్టింది. చిరంజీవివి నాగార్జున వంటి స్టార్స్ తో కూడా తమన్నా నటించింది. ఇప్పటికీ ఓ పక్క సీనియర్ ఫస్ట్ బెస్ట్ ఆప్షన్ గా తమన్నా తన సత్తా చాటుతుంది. మరోపక్క యువ హీరోలతో కూడా కలిసి చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తుంది. తెలుగుతో పాటుగా తమిళ హిందీ పరిశ్రమల్లో కూడా తమన్నా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది.

# అతని ప్రవర్తనతో చాలా భయపడ్డా!

ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. సౌత్ లో కనిపించాలంటే హీరోయిన్ మరీ సన్నగా ఉండకూడదని, అలా ఉంటే తప్పని శరీరాకృతి విషయంలో తాను ఎన్నో ఛాలెంజెస్ ఎదుర్కొన్నట్టు మాళవికా తెలిపింది. ఒకప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని మాళవిక వెల్లడించింది. గతంలో తనపై వచ్చిన విమర్శలు తనను ఎంతగానో బాధించాయని చెప్తూ తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని మాళవిక బయటపెట్టింది. ఒకరోజు రాత్రి తాను ఫ్రెండ్స్ తో కలిసి ముంబైలోని లోకల్ ట్రైన్ లో జర్నీ చేశానని, ఆ జర్నీ టైమ్ లో తనని ఒకతని ప్రవర్తన చాలా భయపెట్టిందని మాళవికా మోహనన్ తెలిపింది. మరో సినిమాను ఓకే చేసిన ప్రభాస్ జర్నీ చేస్తున్న టైమ్ లో ఆ కంపార్ట్మెంట్లో తను, తన స్నేహితులు తప్ప ఎవరూ లేరని, ఆ టైమ్ లో ఒకతను తమ కంపార్ట్మెంట్ లోకి వచ్చేందుకు ట్రై చేశాడని, అక్కడున్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని, అతని ప్రవర్తన తనను, తన ఫ్రెండ్స్ ను భయపడేలా చేసిందని, ఆ టైమ్ లో అసలేం చేయాలో అర్థం కాలేదని మాళవిక వెల్లడించింది. అలా భయపడుతూ ఉండగా ట్రైన్ మరో స్టేషన్ కు వచ్చిందని, అక్కడ తమ కంపార్ట్మెంట్ లోకి మరికొంత మంది వచ్చాక తమ భయం మొత్తం పోయిందని మాళవిక తెలిపింది. ఇక హీరోయిన్ లుక్స్ విషయంలో కూడా మాళవిక మాట్లాడింది. కొంచెం బరువు పెరిగి నార్త్ లో సినిమా చేయాలనుకుంటే అక్కడ ఛాన్సులు రావని, నార్త్ సినిమా కోసం కొంచెం సన్నబడి తిరిగి సౌత్ కు వస్తే ఇక్కడ బొద్దుగా ఉంటేనే బావుంటావంటారని మాళవిక తనకు ఎదురైన అనుభవాలను చెప్పుకొచ్చింది. దీంతో ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తల్లో కన్ఫ్యూజ్ అయ్యానని, తర్వాత మెల్లిగా సిట్యుయేషన్స్ అర్థమయ్యాయని ఏదేమైనా ఫిట్‌గా, హెల్తీగా ఉండాలని డిసైడ్



అయినట్టు అమ్మడు తెలిపింది. తన కెరీర్ స్టార్టింగ్ లో సన్నగా ఉన్నానని ఎంతోమంది ట్రోల్ చేశారని, ఆ తర్వాత కొంచెం లావు అయ్యేసరిగా అప్పుడు కూడా తనను విమర్శించారని చెప్పిన మాళవిక దక్షిణాది హీరోయిన్లు ఎక్కువగా బొద్దు మీదనే ఫోకస్ చేస్తారని, సోషల్ మీడియాలో కూడా బొద్దు కనిపించేలా దిగిన ఫోటోలనే షేర్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది మాళవిక.

# హైబ్రిడ్ పిల్లతో అందుకే అందరికీ ఇబ్బంది!

సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. ఆమెతో కలిగిన అనుభవాన్ని చందు రివీల్ చేసాడు. ఆ సమయంలో కథ, పాత్రల విషయంలో సాయిపల్లవి రెయిజ్ చేసే డౌట్లు మామూలుగా ఉండవు..ఆమెతో ఎవరు సినిమా తీయాలన్నా? ఒప్పించాలన్నా వాళ్లకు చుక్కలు కనిపిస్తాయన్నారు. సాయి పల్లవిని ఒప్పించడం అంటే? ఏ డైరెక్టర్కి అయినా ఓ సవాల్ గానే ఉంటుందని తన అనుభవాన్ని చెప్పే ప్రయత్నం చేసారు. తాజాగా సాయి పల్లవి కథలను ఎలా ఎంచుకుంటుందో రివీల్ చేసింది ఎలాటి పాత్రలోనైనా దాని లోతెంత అని చూస్తా. ఆ పాత్రలో బరువైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది ఎక్కువగా చూస్తా. దాని మీద నాలో నేనే విశ్లేషణ చేసుకుంటా. నటిస్తే ఎలా ఉంటుంది అన్నది మాత్రం సీరియస్ గా ఆలోచన చేస్తా. అన్నది తర్వాత సంగతి ఆ పాత్ర ద్వారా ప్రేక్షకుల్లో ఎంత వరకూ గుర్తింపు వస్తుందన్నది చూసుకుంటా. ఎందుకంటే ప్రేక్షకులకు నిజాయితీగల కథలు మాత్రమే చెప్పాలి. ఏ పాత్ర పోషించినా అందులో భావోద్వేగానికి ప్రేకేక్షకులు కనెక్ట్ అవ్వాలి. అలా కనెక్ట్ కాలేనప్పుడు ఎంత గొప్ప పాత్ర పోషించినా అది వృద్ధా ప్రయత్నమే అవుతుంది. అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచు కోవడం అన్నది గొప్ప విషయం. కానీ.. అవార్డుల గురించి ఎప్పుడు ఆలోచించను. ప్రేక్షకుల మెప్పు తర్వాత అవార్డులు వస్తే దాన్ని బోనస్ గా మాత్రమే భావిస్తాను. అలా అవార్డులకు రెండో ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. సాయిపల్లవి అందుకే తక్కువ సినిమాలు చేయగల్గింది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకుని కొనసాగుతుంది. ప్రకటనల్లో కనిపించదు...గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కోట్లు ఇస్తామన్నా నో ఛాన్స్ అంటూ రిజెక్ట్ చేస్తుంది




# ది పర్ఫెక్ట్ బోల్డ్ బ్యూటీ..!



శ్రీదేవి కూతురు జాన్వి కపూర్ బోల్డ్ ఇమేజ్ సంపాదించేందుకు బాగానే కష్టపడుతుంది. సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సరే రెగ్యులర్ గా తన లేటెస్ట్ ఫోటో షూట్స్ తో తన మీద ఫోక మిస్ అవకుండా చేస్తుంది. అందుకే రోజు ఒక కొత్త అవతారంలో కనిపిస్తుంది. గ్లామర్ షోలో తనకంటూ ఒక ప్రత్యేక ఉందంటూ ఆమె చేస్తున్న స్కిన్ షో చూస్తేనే అర్థమవుతుంది. మడి కట్టుక్ కూర్చుంటే అవకాశాలు కష్టమే అందుకే గ్లామర్ గేట్లు పూర్తిగా ఎత్తేసి తన అందాలతో అలరించేస్తుంది

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com